www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

బుధవారం 5, ఆగస్టు, 2026 8 పేజీలు

## కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



3లో

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



2 లో..

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**భద్రాద్రి న్యూస్ కన్నాయిగూడెం :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కన్నాయిగూడెంలో 20 మంది విద్యార్థినిలకు లాప్ టాప్ లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, వాటిని సాధించడం కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయబడిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ లో భాగంగా నీట్, ఐఐటి, జేఈఈ, క్లాట్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తుందని విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం బాలిక విద్యను ప్రోత్సహించడం తద్వారా స్త్రీ అభ్యున్నతికి మహిళా పురోగతికి పాటుపడుతుందని అన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి

ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

భక్తులకు మెరుగైన దర్శన, మౌలిక వసతులు కల్పించేలా పనులు వేగవంతం చేయాలి

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



6లో

**భద్రాచలం, ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్):** వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తో కలసి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ..

## జిల్లా ఉన్నతాధికారులను కలిసిన కొత్తగూడెం ఏరియా జిఎం సిహెచ్. వెంకట రమణ



7లో

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్): కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీ సిహెచ్. వెంకట రమణ మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని, ఆర్‌డీవో డి. మధు ని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు.

భద్రాద్రి న్యూస్

బుధవారం 5, ఆగస్టు, 2026

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి









మొదటి పేజీ తరువాయి

పాఠశాలలో అదేవిధంగా ఉన్నత చదువులలో ఏ సహాయం అవసరం ఉన్న తనను వ్యక్తిగతంగా సంప్రదించాలని తన శక్తి మేరకు సహాయం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల మాత్రమే విజయానికి సాధనాలు అని, చదువు ఒకటే మీ తలరాతను మారుస్తుందని, బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఆసుపత్రిలో 4 ఆపరేషన్ గదులు ప్రారంభం

## –త్వరలో డయాలసిస్ కేంద్రం – మంత్రి సీతక్క

**ములుగు, ఆగస్టు 4, భద్రాద్రి న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ భారీగా నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క మంగళవారం నూతన సదరం శిబిరం, యూడీఐడీ భవనం, ఆక్సిజన్ ప్లాంట్‌తో పాటు ఆర్థో, గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించామని తెలిపారు. త్వరలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని, ప్రస్తుత జిల్లా ఆసుపత్రి ఇరుకుగా ఉండటంతో మరో ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని, ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది కృషి చేయాలని మంత్రి ఆదేశించారు.

అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి :

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క











**ములుగు, ఆగస్టు 4, భద్రాద్రి న్యూస్:**

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

మంగళవారం ఏటూరునాగారం సీహెచ్‌సీ ఆసుపత్రిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులతో కలిసి సీజనల్ వ్యాధులు, వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించడం శిక్షగా కాకుండా సేవ చేసే గొప్ప అవకాశంగా భావించాలని అన్నారు. ప్రజలకు ఆపద సమయంలో ప్రాణాలు కాపాడే వైద్యులు, నర్సులు కనిపించే దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు.

పాము కాట్లు, డెంగ్యూ, విషజ్వరాలు, ప్రమాదాల వంటి ప్రతి కేసును అత్యంత బాధ్యతతో చూడాలని, ప్రతి రోగి ప్రాణం విలువైనదేనని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకు సైతం రోగులను వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తరలించకుండా, స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

ఏటూరునాగారం వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పనిచేయడం వృత్తిపరంగా ఎంతో అనుభవాన్ని, నైపుణ్యాన్ని పెంచుతుందని చెప్పారు. కష్టపడి పనిచేస్తేనే విజయవంతమైన వైద్యులుగా, సిబ్బందిగా గుర్తింపు పొందగలరని పేర్కొన్నారు.

ఆసుపత్రిలో పరిశుభ్రత, సానుకూల వాతావరణం, రోగుల పట్ల మంచి ప్రవర్తన ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి ఇంట్లో ఉన్న భావన కలిగేలా సిబ్బంది వ్యవహరించాలని, వైద్యుల మాటలు, ప్రవర్తనే రోగుల్లో సగం వ్యాధిని తగ్గిస్తాయని అన్నారు.

ఏటూరునాగారంలో రవాణా, వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, భద్రాద్రి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలు, బొగత జలపాతం వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలో ఉన్నాయని తెలిపారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.

అంతకముందు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు అనంతరం 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, సి హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ సురేష్, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్, ఆత్మ కమిటీ సభ్యులు రఘు, అరుణ, స్థానిక సర్పంచ్ శ్రీలత , వైద్య బృందం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ బాటిల్‌పై రూ.15-30 అదనపు వసూళ్లు..?

**కారేపల్లిలో మద్యం విక్రయాలపై వినియోగదారుల ఆందోళన**
**ఆకస్మిక తనిఖీలు చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తేవాలని డిమాండ్ -- ఎంఆర్పీ కంటే అధిక ధర చెల్లించొద్దని ప్రజలకు అవగాహన**




**కారేపల్లి, ఆగస్టు 4(భద్రాద్రి న్యూస్ రాముల ):**
కారేపల్లి ప్రాంతంలోని పలు మద్యం దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.15 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రతిరోజూ మద్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వం ప్రతి మద్యం సీసాపై గరిష్ఠ చిల్లర ధరను స్పష్టంగా ముద్రించినప్పటికీ, కొన్ని దుకాణాల్లో ఆ ధరకు విక్రయించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఒకటి, రెండు దుకాణాలకే పరిమితం కాకుండా పలు చోట్ల ఒకే తరహా పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఆబ్కారీ శాఖ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.
రోజుకు వందల సంఖ్యలో క్వార్టర్ బాటిళ్లు విక్రయమవుతున్న నేపథ్యంలో ఒక్కో బాటిల్‌పై రూ.15 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తే భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**వినియోగదారులకు సూచన**

మద్యం కొనుగోలు చేసిన తర్వాత సీసాపై ముద్రించిన ఎంఆర్పీని పరిశీలించి, అదే ధరను మాత్రమే చెల్లించాలని వినియోగదారులకు సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. ఎంఆర్పీ కంటే అధికంగా డబ్బులు కోరితే కారణం ఏమిటని ప్రశ్నించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ చెల్లించాల్సిన అవసరం లేదని అవగాహన కల్పించాలని కోరుతున్నారు. అవసరమైతే బిల్లు తీసుకుని సంబంధిత ఆబ్కారీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

**చట్టం ఏమి చెబుతోంది?**

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర కంటే అధికంగా వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధం. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం, లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా రద్దు చేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.
కారేపల్లి ప్రాంతంలోని మద్యం దుకాణాలపై ఖమ్మం జిల్లా ఆబ్కారీ శాఖ ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరకే మద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత మరణాలను తగ్గించవచ్చు

: సర్పంచి మందుల నాగయ్య




**కోదాడ, ఆగస్టు 04(భద్రాద్రి న్యూస్):**
పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత మరణాలను తగ్గించవచ్చని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి మందుల నాగయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు "ప్రపంచ తల్లిపాలు వారం" ను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మన గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తల్లిపాలు నవజాత శిశువుకు అత్యంత సంపూర్ణమైన మొదటి ఆహారం. దీనిని "ద్రవ స్వర్ణం" అని కూడా పిలుస్తారు. తల్లిపాలు శిశువుకు మొదటి టీకాగా పనిచేస్తాయి పుట్టుకతోనే రోగనిరోధ రోగనిరోధక శక్తిని అందించి అనేక వ్యాధుల నుండి కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జైసింహారెడ్డి, వార్డ్ సభ్యులు ఖాజా, రమాదేవి, అంగనవాడీ టీచర్లు షేక్ నసీమా, పి జానం, నాగమణి, హేమలత, గ్రామంలోని తల్లులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు – ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్‌పై దృష్టి**



**కారేపల్లి, ఆగస్టు 4(భద్రాద్రి న్యూస్ రాములు ):–**
ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల విచారణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసింగ్‌ను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం స్టేషన్ అధికారులు, సిబ్బందితో సమావేశమైన కమిషనర్ శాఖ పనితీరు మరింత మెరుగుపడేందుకు అవసరమైన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏసీపీ తిరుపతి రెడ్డి, కారేపల్లి సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ గోపి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ వెంకన్న కు ఆర్థిక సహాయం

– ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు



**కామేపల్లి,ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్):**
కామేపల్లి గ్రామ నివాసి మాలపోలు వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి బాగాలేక ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న వారిని గుర్తించి కామేపల్లి క్రాస్ రోడ్ లో నిర్మించుకున్న ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యుడు అయిన మాలపోలు వెంకన్న ఆరోగ్య పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వెంటనే కామేపల్లి క్రాస్ రోడ్ యందు నిర్మించుకున్న ఆటోడ్రైవర్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు సంఘ సభ్యులు కలిసి తమ వంతు ఖమ్మం హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న వెంకన్నకు తనకు మేమున్నామంటూ చెపుతూ మనోధైర్యాన్ని కల్పించి తమ వంతు ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందించడం జరిగింది ప్రతి మనిషికి సహాయపడాలని మానవ దృక్తులతో సమాజంలో అందరికీ మంచి మనసు ఇచ్చి ఆలోచన కలిగించాలని ఈ సందర్భంగా పుల్లయ్య గురుస్వామి తెలిపారు

# తెలంగాణ హైకోర్టులో 5 ఏళ్ల పోరాటానికి విజయం

### మాజీ సింగరేణి జూనియర్ పంచాయతీ కార్యదర్శి మురళికి మళ్లీ పోస్టింగ్




**కామేపల్లి,ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్):**
సింగరేణి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ 2020లో విధుల నుంచి తొలగింపునకు గురైన.కామేపల్లి గ్రామానికి చెందిన ఎం.మురళి సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత మళ్లీ తన ఉద్యోగాన్ని సాధించారు.ఈ వ్యవహారం పై మురళి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన తెలంగాణ హైకోర్టు.. అప్పటి కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ ఇచ్చిన తొలగింపు ఉత్తర్వులను పక్కనపెట్టి మురళిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తీర్పునిచ్చింది.హైకోర్టు ఆదేశాల మేరకు స్పందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ఎం. మురళిని తిరిగి విధుల్లోకి తీసుకుంటూ గ్రామ పంచాయతీ జూనియర్ సెక్రటరీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఐదేళ్ల తర్వాత న్యాయం గెలిచి మళ్లీ విధుల్లో చేరుతుండటంతో మురళి తన ఆనందంను మంగళవారం వ్యక్తం చేశారు.

# అధికారులతో మాట్లాడి గ్రంధాలయ సమస్యలను పరిష్కరిస్తా

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా

**కామేపల్లి,ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్):**
జిల్లా అధికారులతో మాట్లాడి గ్రంథాలయాల సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా వెల్లడించారు. మంగళవారం పండితాపురం, కామేపల్లి గ్రంథాలయాలను ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పండితాపురం గ్రంథాలయ భవనం పురాతన కాలం నుండి కొనసాగుతుందని శిథిలావస్థకు చేరుకుందని కూలిపోయే ప్రమాదం ఉందని కొమ్మినేపల్లి గ్రామ సర్పంచ్ అనురాధ, ఉపసర్పంచ్ మల్లికార్జున్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, ప్రసాద్,మల్లయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినతి పత్రం అందజేశారు.ఈ గ్రంథాలయాన్ని అప్పుడు దాకా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించాలని వారు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమస్యను





# తల్లిపాలే బిడ్డలకు తొలి రక్షణ పోషణ





### – జిల్లా మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారి ప్రమీల

**కామేపల్లి,ఆగస్టు 4 (భద్రాద్రి న్యూస్):**
తల్లిపాలే బిడ్డలకు తొలి రక్షణ పోషణ అని జిల్లా మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారిణీ ఏ ప్రమీల తెలిపారు.మండలంలోని పండితాపురం రైతు వేదికలో ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సభలో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు అమ్మ పాలు అమృతం అని అన్నారు.బిడ్డలు పుట్టగానే ప్రతి అమ్మ అందించే మొదటి పౌష్టిక ఆహారం ముర్రు పాలేనని ఆ పాలను పుట్టిన ప్రతి బిడ్డకు తాగించాలని కోరారు.బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని తద్వారా వ్యాధి నిరోధక శక్తి, పెరుగుతుందని తెలిపారు.బిడ్డలకు వయస్సుకు తగిన ఆహారం ఇవ్వడం తోపాటు రెండేళ్లపాటు తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని వివరించారు. తల్లిపాల వారోత్సవాలు అధికారిక కార్యక్రమంగా కాకుండా ప్రజల్లో చైతన్య కలిగించే విధంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అన్ని అంగన్వాడి కేంద్రాలతో పాటు ఆరోగ్య కేంద్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించొచ్చని అన్నారు.ఈ సభలో కామేపల్లి ప్రాజెక్టు సిడి పిఓ కే ఉమా,మండల వైద్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, కొమ్మినేపల్లి సర్పంచ్ డి అనురాధ,డి ఎం కోఆర్డినేటర్ సమ్రారీన్,కామేపల్లి ప్రాజెక్ట్ సూపర్వైజర్లు టీ విజయలక్ష్మి,పీ లక్ష్మి, బి వరలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**.మున్సిపాలిటీ పరిధిలో నీటి పన్ను వసూలు నిలిపివేయాలని కోరుతూ ధర్నా**

**. మూడేళ్ల పెండింగ్ నీటి బిల్లు వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది**

**.కౌన్సిల్ సమావేశం లేకుండా ఆన్లైన్ బిల్లులు ఇవ్వకుండా మాన్యువల్ బిల్లు ఇవ్వడంపై అభ్యంతరం**

**.స్పష్టమైన ఆదేశాలు వచ్చేంతవరకు నీటి పన్ను వసూలు చేయొద్దంటూ ధర్నా**

**. ధర్నాలో పాల్గొన్న కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు**

**వైరా, ఆగస్టు 4, (భద్రాద్రి న్యూస్ )**
వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా వసూలు



చేస్తున్న మంచినీటి పనులు బకాయిలు ఎలాంటి తీర్మానం లేకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కౌన్సిలర్లు కట్ట స్వరూప రాణి, తిరుపతి శివకుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, మాదినేని సునీత , దుర్గాప్రసాద్, నల్లమోతు శైలజ, జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, బాణాల వెంకటేశ్వరరావు లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుండి సుమారు ఎనిమిది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచినీటి పన్నులు వసూలు జరగలేదని, కానీ వైరా మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది మూడు సంవత్సరాల బిల్లును ఒకేసారి వసూలు చేస్తూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతున్నారని దీని అరికట్టేందుకు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, ఎలాంటి ఆన్లైన్ బిల్లుల ద్వారా బిల్లులు వసూలు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండా త్రాగునీటి బిల్లులు ఎలా వసూలు చేస్తారని కమిషనర్ను ప్రశ్నించారు దీనికి కమిషనర్ స్పందిస్తూ ఆన్లైన్ బిల్లులు వచ్చేవరకు సిబ్బంది తాగునీటి బిల్లులు వసూలు తాత్కాలికంగా నిలిపివేస్తామని హామీ ఇచ్చారు వారం రోజుల్లో కౌన్సిల్ సమావేశం నిర్వహించి తీర్మానం ప్రతిపాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మద్దెల రవి, అప్పం సురేష్, పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు సక్కుబాయి, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, నూకల వాసు, పుల్లయ్య, పాసంగులపాటి శివ, బత్తుల రాజు, కొత్త నరసింహారావు, మాచర్ల శంకర్, నరసింహారావు, కట్ట నాగేశ్వరరావు, వేముల శివకృష్ణ, రంజాన్, వదినేపల్లి చక్రవర్తి, గుగులోతు బాలు, వీరన్న, రేచర్ల సైదులు, వల్లెపు రాము, తదితరులు పాల్గొన్నారు



భద్రాద్రి న్యూస్

బుధవారం 5, ఆగస్టు, 2026

# రైతు వ్యతిరేక విధానాలతో తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభం









**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, ఆగస్టు 4(భద్రాద్రి న్యూస్):**

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి కోదాడ రెవెన్యూ డివిజన్ అధికారి ని కలిసి వినతిపత్రంఅందజేశారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు.

పంటల సాగు ప్రారంభమయ్యే సమయంలో రైతులకు అత్యంత అవసరమైన క్రాప్ లోన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి ఏడాది రైతులు పంట రుణాలను సులభంగా రెన్యూవల్

# ఆగస్టు 6 నుండి 12 వరకు ప్రజా చైతన్య యాత్రను జయప్రదం

**సుజాతనగర్ ,ఆగస్టు 4 (భద్రాద్రిన్యూస్ ):**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 12 వరకు జరిగే ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కొత్తగూడెం నగర పాలక సంస్థ మేయర్ మూడు గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బాధలావ్ జారురి హై మార్పు కావాలి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.



**సందర్భంగా వారు మాట్లాడుతూ...**

దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు జీవితం దుర్భరంగా మారిందన్నారు.

నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఎరువుల పురుగు మందుల ధరలను అరికట్టాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు , జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తాళ్ల వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి తాళ్లూరు ధర్మరావు , నాయకులు బొడ్డు కేశవరావు , వీర్ల దుర్గాప్రసాద్ , గడ్డం రాజేందర్, బండి రమేష్, కృష్ణ, దండి నర్సిహారావు, దండు నాగేశ్వరరావు , మండే నాగేశ్వరావు, వెంకన్న లింగేష్ ,కిలారి రామచంద్రరావు , సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులపై కేంద్రం దాడి..!

**ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలి**

**ఆశా వర్కర్ల సమస్యలపై మెడికల్ ఆఫీసర్‌కు సీఐటీయూ వినతిపత్రం**

**కార్మిక లోకం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి:- మద్దాల ప్రభాకరరావు**

**మధిర ఆర్సీ, ఆగస్టు 4(భద్రాద్రిన్యూస్):-**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని, ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకరరావు పిలుపునిచ్చారు.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ మండల కో-కన్వీనర్ దూదిగం బసవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభాకరరావు మాట్లాడుతూ, కార్మిక వర్గం ఎన్నో దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కులు, సామాజిక భద్రతను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ విధానాలు కార్మికులను యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితికి నెడుతున్నాయని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో ఆశా వర్కర్లు, కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి, సంధ్యారాణి, వెంకటరమణ, ఏసుమణి విజయలక్ష్మి, సుజాత, నాగమణి, వై. నాగమణి పాల్గొన్నారు.

# ములుగు జిల్లా టి. ఈ. ఆర్. ఎస్. ఏ. జిల్లా అధ్యక్షులుగా వెంకటాపురం డిప్యూటీ తహశీల్దార్ ఎన్నిక



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్:**

ములుగు జిల్లా వెంకటాపురం తహసిల్దార్ కార్యాలయంలో నాయిబ్ తాసిల్దారుగా పనిచేస్తున్న మినుగు మహేందర్ ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సమితి అధ్యక్షులు (టి.ఇ.ఆర్.ఎస్.ఏ.) ఎన్నికైన సందర్భంగా కార్యాలయం ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

తహశీల్దార్ఎం. వేణు గోపాల్ ఆద్వర్యంలో కార్యాలయం సిబ్బంది, ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యం.వేణుగోపాల్, మండల గిర్దావర్లు విష్ణువర్ధన్, మల్లయ్య, మరియు జూనియర్ సహాయకులు, కార్యాలయ సిబ్బంది, మరియు గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు, ఆగస్టు 4, భద్రాద్రి న్యూస్:**

ఈ సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ద్వారా తల్లిపాల ప్రాధాన్యంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

అనంతరం ఏటూరునాగారం సీహెచ్‌సీ ఆసుపత్రిని పరిశీలించి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులతో కలిసి సీజనల్ వ్యాధులు, వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఎస్‌డీసీ ప్రతాప్, బీడబ్ల్యూఓ ప్రేమలత, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్, ఆత్మ కమిటీ సభ్యుడు రఘు,స్థానిక సర్పంచ్ శ్రీలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

**పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా**

**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

**భద్రాద్రి న్యూస్:**



పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు (జవర్వస అత్వతీ-వర్ం) ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్ కు సంబంధించి నియామక ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పాదర్శకంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నియమ నిబంధనలను అనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియలలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నియామక పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
బుధవారం 5, ఆగస్టు, 2026

# భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి

**ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం**

**పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి**

**'బద్లావ్ జరూరీ హై' నినాదంతో దేశవ్యాపిత నిరసనలు**

**ఆగష్టు 6 నుంచి 'ప్రజాచైతన్య యాత్రలు'**

**మీడియా సమావేశంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**




కొత్తగూడెం టౌన్ ,ఆగస్ట్ 4( భద్రాద్రిన్యూస్):–సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కొల్పిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని తాటిపల్లి రిసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, విద్యా, వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు" అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో "దేశంలో మార్పు కోసం" భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమేషంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ళ వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల, పట్టణ అధ్యక్షుల నియామకం

**వైరా, ఆగస్టు 4 (భద్రాద్రిన్యూస్ ):–**

వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన మండల పట్టణ అధ్యక్షులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని నూతనంగా ఏర్పడ్డ మండల పట్టణ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. వైరా మండల అధ్యక్షులుగా శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులుగా పేరంశెట్టి సీతారాములు, కొనిజర్ల మండల అధ్యక్షులు సవల్ల నాగేశ్వరరావు, ఏనుకూరు మండల అధ్యక్షులు స్వర్ణ శిరీష, కారేపల్లి మండల అధ్యక్షులు తోటకూర రాంబాబు, తదితరులకు బాధ్యతలు అప్పగించడం జరిగింది.





# ఆలయ పునర్నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి





మొదటి పేజీ తరువాయి

పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ముందుగా జిల్లా కలెక్టర్ ఉత్తర ద్వార దర్శనం వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా పనులకు సంబంధించిన డ్రాయింగ్స్‌ను పరిశీలిస్తూ నిర్మాణాల రూపకల్పన, పనుల నాణ్యత, అమలు తీరు, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను ముక్కోటి ఏకాదశి నాటికి తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం తూర్పు వైపు నుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణ మార్గంలో పర్యటిస్తూ తూర్పు, దక్షిణ, పడమర వైపులా కొనసాగుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రతి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్‌ను పరిశీలిస్తూ అధికారులు, ఇంజినీర్లను పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల రూపకల్పనలో ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు ఉన్న మార్గాన్ని జిల్లా కలెక్టర్ కాలినడకన పరిశీలించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే నేపథ్యంలో రోడ్డు విస్తరణ, పాదచారుల మార్గాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వెలుగులు, భద్రతా ఏర్పాట్లు, సూచిక బోర్డులు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయం నుంచి ఘాట్ వరకు రోడ్డు విస్తరణ పనులను పుష్కరాల నాటికి పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చిత్రకూట మండపం వద్ద కొనసాగుతున్న తొలగింపు పనులను పరిశీలించారు. మండపంలోని పురాతన రాతి స్తంభాలు, శిల్ప సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో అత్యంత జాగ్రత్తగా తొలగింపు ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాతి స్తంభాలను గుర్తింపు సంఖ్యలతో నమోదు చేసి నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఈ తొలగింపు ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. పురాతన వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి పనిని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, జిల్లా కలెక్టర్ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు ఈ ఏడాది మార్చి నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు . వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను పూర్తిచేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక చర్యలను సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రోడ్లు ఌ భవనాల శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాచీనత, ఆధ్యాత్మిక విశిష్టతకు భంగం కలగకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు, విశాలమైన రాకపోకల మార్గాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించి గోదావరి పుష్కరాల నాటికి అన్ని ప్రధాన పనులను పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో భద్రాచలం తాసిల్దార్ రవికుమార్, పంచాయతీ ఈవో, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు,దేవాదాయ శాఖ అధికారులు, రోడ్లు ఌ భవనాల శాఖ ఇంజినీర్లు, సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్ తెలుగు దినపత్రిక

బుధవారం 5, ఆగస్టు, 2026

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఇంటింటా సత్సంగం

## శ్రీరామ హృదయ కలశాలతో ఇంటింటికి



**భద్రాద్రి న్యూస్ వెంకటాపురం:** చిన్న జీయర్ స్వామి70వ తిరు నక్షత్ర సందర్భంగాఆ జీయర్ మఠం నుండి శ్రీరామచంద్రమూర్తిని ఆవాహన చేసిన శ్రీరామ హృదయ కళశాల ను రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఇంటికి శ్రీరాముడి ని తీసుకువెళ్లాలని ఉద్దేశంతో యతీంద్ర సప్తతి కార్యక్రమంలో భాగంగా వికాస తరంగిణి సభ్యులు శ్రీరామ సంకీర్తనలతో వెంకటాపురం లోని



వెంకటేశ్వరం స్వామి దేవాలయానికి శ్రీరామ హృదయ కళాశాల తీసుకువచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికి సత్సంగం కార్యక్రమంలో భాగంగా వికాస తరంగిణి బృందం శ్రీరామ భక్తులు మంగళవారం శ్రీరామ సంకీర్తనతో ఇంటింటికి శ్రీరామ హారదయ కళాశాలను తీసుకు వెళ్లారు. శ్రీరామ హృదయ కళశాలు ఇంటికి వచ్చిన సందర్భంలో సాక్షాత్తు శ్రీరాముడే ఇంటికి వచ్చాడని భావించి రెండు చేతులతో తాకి కళ్లకు అద్దుకొని, గుప్పెడు బియ్యం ఆ కళాశాలలో వేయడం వల్ల ఆయా కుటుంబానికి మనకు ఏనాడు అన్నానికి లోటు ఉండదని, ఆ కుటుంబాలకు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదిస్తుందని సభ్యులు తెలిపారు.

# ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి జిల్లా కలెక్టర్ అంకిత్

### కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 4 (భద్రాద్రిన్యూస్ ):–**

కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గోడౌన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని, అందుకు అనుగుణంగా అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి అనసూయ సీతక్క



**భద్రాద్రి న్యూస్ ఏటూరునాగారం**

ఏటూరునాగారం మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం రూ.34.89 లక్షల స్వచ్ఛ భారత్ మిషన్--గ్రామీణ నిధులతో నిర్మించిన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, హరిత గ్రామాల నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ రఘు,స్థానిక సర్పంచ్ శ్రీలత, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.